నిజామాబాద్ | కామారెడ్డి
వార్త

# వృద్ధ దంపతులపై దాడి

- ●బంగారం దొంగతనం చేసిన దుండగులు
- ●ప్రాణాపాయ స్థితిలో దంపతులు
- ●సంఘటన స్థలాన్ని సందర్శించిన ఏసిపి

**రెంజల్ ప్రభాతవార్త డిసెంబర్ 23 :**

వృద్ధ దంపతులపై దాడి చేసి, గుర్తు తెలియని దుండగులు వారి ఒంటిపై ఉన్నటువంటి బంగారాన్ని, నగదును దోచుకు వెళ్లిన సంఘటన వెలుగు చూసింది. శుక్రవారం తెల్లవారుజామున రెంజల్ మండల కేంద్రంలోని సరస్వతి నగర్ కాలనీలోని గల జల్ల చిన్న నాగయ్య, అతని భార్య శకుంతల పై గుర్తు తెలియని దొంగలు ఇంట్లో నిద్రిస్తున్నటువంటి వారిపై, దాడి చేసి ఆమె ఒంటిపై ఉన్నటువంటి బంగారం నగలను తో పాటు, నగదును కూడా దోచుకు వెళ్లిన సంఘటన గ్రామంలో కలవరం రేపింది. శుక్రవారం ఉదయం ఆరు గంటలకు వృద్ధ దంపతుల మనుమడు వర్ధన్ ఇంటికి వచ్చి చూసేసరికి, దంపతులు ఇద్దరూ కూడా రక్తపు మడుగులో, ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్లాడుతూ కనిపించడంతో తల్లి దండ్రులకు ఫోన్ చేసి తెలపడంతో, వృద్ధ దంపతుల కుమారులు, కోడండ్లు వచ్చి చూడగా వారిపై దాడి చేసి రక్తపు మడుగులో ఉండడంతో 108కు ఫోన్ చేసి స్థానికులతో కలిసి ఆసుపత్రికి తరలించారు. స్థానికులు, సర్పంచ్ రమేష్ కుమార్ పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి బోధన ఏసీపీ కిరణ్ కుమార్, సిఐ శ్రీనివాస్ రాజ్, ఎస్సై సాయన్న, నారాయణ సింగ్‌లు చేరుకొని ఇంటిని మరియు పరిసరవ ప్రాంతాలను పరిశీలించారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ తో తనిఖీ చేపట్టగా, కొంత దూరం వరకు వెళ్లి తిరిగి రావడంతో దుండగులు తప్పించుకున్నట్లు సమాచారం. దుండగులు ఎంతటివారినైనా పట్టుకొని శిక్షించడం జరుగుతుందని ఏసీపీ తెలిపారు. నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వృద్ధ దంపతులకు చికిత్సలను అందిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వృద్ధులపై దాడి, దొంగతనం జరగడంతో గ్రామంలో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.





# సేవాలాల్ మహారాజ్ జన్మదినాన్ని సెలవు దిగంగా ప్రకటించాలి

**బాన్సువాడ డిసెంబర్ 23 ప్రభాతవార్త**

బాన్సువాడ డివిజన్ గిరిజన విద్యార్థి సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు సభావాత్ వినోద్ నాయక్ ఆధ్వర్యంలో సంత శ్రీ సేవాలాల్ మహారాజ్ పుట్టిన రోజు ( జయంతి) ఫిబ్రవరి 15ను సెలవు దినంగా ప్రకటించాలి, గిరిజన బంధు ఇవ్వాలని ఈ నెల డిసెంబర్ 30 నిర్వహించే చలో ప్రగతి భవన్ పోస్టర్ శుక్రవారం జిల్లా అధ్యక్షుడు సభావాత్ వినోద్ నాయక్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సభావాత్ వినోద్ నాయక్ మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడి ఎనిమిది సంవత్సరాల ఆరు నెలలు గడుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి గిరిజనుల పట్ల చిన్నచూపు చూడడం బాధాకరం. 2014 ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి గిరిజనులకు ఇచ్చిన 21 హామీల్లో ఏ ఒక హామీ నెరవేర్చకపోవడం శోచనీయం. రాష్ట్రంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి, గోర్ బంజారాల ఆరాధ్యదైవం మైన శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి, అలాగే కొత్తగా కట్టుతున్న సెక్రటేరియట్‌కు సేవాలాల్ మహారాజ్ పెరు నామకరణం చేయాలి, ప్రతి తాండను రెవెన్యూ గ్రామ పంచాయతీ గా గుర్తించి ప్రతి గ్రామ పంచాయతీకి 5 కోట్ల నిధులు కేటాయించాలి, గిరిజనులకు కూడా గిరిజన బంధు ఇవ్వాలి, ప్రతి గిరిజనులకు 3 ఎకరాల భూమి కేటాయించాలి, గిరిజన గురుకులలకు పక్క భవనాలు ఏర్పాటు చేయాలి, గిరిజన బిడ్డల పైన జరిగిన దాడులకు విచారణ జరిపి ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు, గిరిజన యువతి, యువకులు చలో ప్రగతి భవన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయలని కోరారు. ఈ కార్య క్రమంలో గిరిజన విద్యార్థి సంఘం వినోద్ నాయక్ అనిత , తరుణ్ శిరీష కవిత ఫుల్ సింగ్ నాయక్ మాన్సింగ్, దేవి సింగ్, తదితరులు పాల్గొన్నారు.




# టీఎన్జీవోల ఐక్యత కోసం పాటుపడాలి

## జిల్లా అధ్యక్షులు ఎన్.వెంకటరెడ్డి

**కామారెడ్డి ప్రభతావార్త, డిసెంబర్ 23**

టీఎన్జీవోలు ఐక్యత కొరకు పాటుపడవాలని జిల్లా అధ్యక్షులు ఎన్. వెంకటరెడ్డి అన్నారు. టీఎన్జీవో కామారెడ్డి అర్బన్ కమిటీ అధ్యక్షులు వేంకటేశము, కార్యదర్శి కాసం శివకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ కామారెడ్డిలో కార్యవర్గ సమావేశము నిర్వహించరు. ఈ సమావేశానికి టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి, కార్యదర్శి బి సాయిలు ముఖ్య అతిథులుగా హాజరై ఇందులో పలు తీర్మానాలు చేశారు. 317 జీవో ద్వారా ఉద్యోగులు బదిలీ అయినందున ఖాళీ కార్యవర్గ సభ్యుల స్థానంలో నూతన సభ్యులను నియమించుకోవలేనని తీర్మానించారు. టీఎన్జీవో నియమములకు లోబడి సమావేశం నిర్వహించుకొనవలేనని ఐక్యత కొరకు పాటుపడవాలని జిల్లా అధ్యక్షులు ఎన్. వెంకటరెడ్డి తెలియజేశారు. అలాగే జిల్లా కార్యదర్శి బి.సాయులు, సంఘం సభ్యులు ఐకమత్యంతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, నూతన కార్యవర్గ సభ్యులను ప్రకటించి వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవోలు ఉపాధ్యక్షులు యు.సాయిలు, లక్ష్మణ్, గణేష్, కిషన్, అర్బన్ కమిటీ కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# ఖబడ్దార్.. బడా జూటా పార్టీ

- కల్లాలు వద్దంటే రణమే
- గల్లా పట్టి కొడతాం
- కేసీఆర్ తోనే వ్యవసాయం పండగ
- కేంద్ర ప్రభుత్వానిది కక్ష సాధింపు
- రాష్ట్రానిది సంక్షేమం
- బిఆర్ఎస్ రైతు ధర్నా విజయవంతం
- బిజెపిపై నిప్పులు చెరిగిన ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, గణేష్ గుప్తా





**నిజామాబాద్ ప్రతినిధి – ప్రభాతవార్త**

జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నిధుల కింద నిర్మిస్తున్న వ్యవసాయ కల్లాలను అడ్డుకుంటే, గల్లా పట్టి కొడతామని పియుసి చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి జీవన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. టిఆర్ఎస్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రైతు ధర్నా నిర్వహించారు. నిజామాబాద్ నగరంలోని ధర్నా చౌక్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్ఆర్ఈజీఎస్ (నరెగ) నిధులతో నిర్మిస్తున్న రైతు కల్లాలను అడ్డుకునేలా నిధులను వెనక్కి ఇవ్వాలని కేంద్రం ఆదేశించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ రైతు కాబట్టే, పాలనలో అన్నదాతలకు భరోసా తెలంగాణలో కలిగిందన్నారు. ఢిల్లీ, పంజాబ్ రైతులపై కాల్పులు జరిపించిన ప్రధాని మోడీని ప్రజలు క్షమించరన్నారు. అక్కడి ఎన్నికల్లో రైతులు బుద్ధి చెప్పినా, కేంద్రం తీరు మారకపోవడం సిగ్గు చేటన్నారు. వ్యవసాయాన్ని పండగ చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్ దేనని పొగిడారు. వ్యవసాయదారులకు ఉచిత కరెంట్, రైతు భీమా, రైతు బంధు ఇస్తున్నారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అంటే భారత రైతుల సంక్షేమమని నిర్వచించారు. మిషన్ కాకతీయతో చెరువులు నింపారన్నారు. నూతన ప్రాజెక్టుల ద్వారా బీడు భూములకు నీళ్లు ఇస్తున్నారన్నారు. మోడీ రైతుల పాలిట రాబందులా మారారని విమర్శించారు. బీజేపీ అంటే బడా జూటా పార్టీగా మారిందని దుయ్యబట్టారు. మోటార్‌లకి మీటర్‌లు పెట్టకుండా, కల్లాల నిర్మాణాల విషయంలో రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందని హామీ ఇచ్చారు.

**కల్లాలు కడతాం...ఏం చేస్తారో చూస్తాం**

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా**

నరేగా నిధులతోనే కల్లాలు కట్టి తీరతామని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా కుండబద్దలు కొట్టారు. బీఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో మరో దఫా రైతు ప్రభుత్వమే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కుట్ర పూరితంగానే బీఆర్ఎస్ పై ఈడీ, ఐటీ దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. రైతులపై కక్ష ఎందుకని కేంద్రాన్ని ప్రశ్నించారు. రోడ్లపై ధాన్యం ఆరబోతతో ప్రమాదాలు జరిగి, పలువురు చనిపోతున్నారని, వీటిని ఆరికట్టెందుకే సీఎం కల్లాల నిర్మాణంపై దృష్టి పెట్టారన్నారు. రాష్ట్రాలకున్న హక్కుతోనే నరేగా నిధుల వినియోగం జరుగుతుందని, ఫలితంగానే వరి ధాన్యం ఆరబోత కల్లాల నిర్మాణం జరుగుతుందని స్పష్టం చేశారు. నిధులు వెనక్కి ఇవ్వమంటే, పోరాటం తప్పదని హెచ్చరించారు. నరెగ నిధులను వెనక్కి ఇవ్వాలనే ప్రతిపాదనను కేంద్రం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రాయితీల విషయంలో కేంద్రం కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని ఎమ్మెల్సీ విజీ గౌడ్ అరోపించారు. రైతు ధర్నాలో జిల్లా పరిషత్ చైర్మెన్ దాదన్నగారి విఠల్ రావు, నగర మేయర్ దండు నీతు కిరణ్, నూడా చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, మార్క్ ఫెడ్ చైర్మెన్ మార గంగారెడ్డి, రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ ఆకుల లలిత, నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

ఆర్మూర్ పట్టణంలో సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో క్రిస్మస్ వేడుకలు స్కూల్ పిల్లలతో కలిసి హెచ్ ఎం సరితా రెడ్డి ఘనంగా జరిపారు. అనంతరం హెచ్ఎం సరిత రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ మాసంలో జరిగే క్రిస్మస్ వేడుకలు స్కూల్ యాజమాన్యంతో, స్కూల్ పిల్లలతో కలిసి క్రిస్మస్ వేడుకలను సెలబ్రేట్ చేసుకోవడం గొప్ప విషయం అని తెలియజేశారు. స్కూల్ పిల్లలకు అన్ని మతాలు గూర్చి అవగాహన కల్పించడానికి క్రిస్మస్ , రంజాన్, దసరా హిందూ సాంప్రదాయాలను అన్నింటి గౌరవిస్తూ చిన్న వయస్సు నుండి పిల్లలు ఎటువంటి కల్మషం లేకుండా జీవితంలో ఎదగాలని అన్ని పండుగల గొప్పదనాన్ని స్కూల్లో నేర్పిస్తామని హెచ్ఎం సరితా రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సరితా రెడ్డి, స్కూల్ యజమాన్యం, టీచర్స్ ,పిటి సార్ కిరణ్ ,కృష్ణ పాల్గొని క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది.

# వసుధ హైస్కూల్లో రైతుల దినోత్సవ వేడుకలు

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**

నగరంలోని వసుధ హైస్కూల్లో ఈరోజు రైతుల దినోత్సవ వేడుకల ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ నితీష్ మాలో, చైర్మన్ దీపక్ మాల్, పిఈటి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 6 7 8 9 విద్యార్థులు రైతుల వేషధారణను ధరించి రైతుల దినచర్య రైతుల వ్యవసాయ ప్రక్రియలో ఉపయోగించే కొత్త విధానాలను ప్రదర్శించారు వాటితో పాటు నృత్యాలు, పాటలతో ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# సపాయి కార్మికులకు బీమా చేయించిన ఉపసర్పంచ్

**నందిపేట, ప్రభాతవార్త**

నందిపేట పట్టణ సపాయి కార్మికులు 40 మందికి సొంత ఖర్చులతో ప్రమాద బీమా చేయించిన నందిపేట ఉప సర్పంచ్ కొత్తూరు భరత్. గ్రామ పంచాయతీ ఆవరణలో స్థానిక పోస్ట్ కార్యాలయ సిబ్బంది సమక్షంలో లో నందిపేట పట్టణ సపాయి కార్మికులకు ఒక్కరికి 10 లక్షల ప్రమాద బీమా చేయించి బీమా బండ్ కాగితాలు సపాయి కార్మికులకు అందజేసిన ఉప సర్పంచ్ భరత్ ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ సపాయి కార్మికులు రేయి ఆనక పగలనక గ్రామం పరిశుభ్రంగా ఉంచడానికి అహర్నిశలు కృషి చేస్తారని వాళ్లకు అనుకోని ఆపద ఏదయినా జరిగితే వల్ల కుటుంబాలకు అండగ బీమా పని చేస్తుందని తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి రేయింబవళ్లు కష్టపడుతున్నా కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం అని తెలిపారు. సపాయి కార్మికులు మాట్లాడుతూ తమకు బీమా చేయించిన ఉప సర్పంచ్ భరత్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ బ్రహ్మానందం పంచాయతీ కార్యదర్శి సౌమ్య వార్డు సభ్యులు గంధం సాయిలు నాగుల అశోక్ నాయకులు దుబాయ్ శీను గాండ్ల సంతోష్ మచ్చర్ల విజయ్ దినేష్ భోజన గంగాధర్ పాల్గొన్నారు.



# కుటుంబం బాగుపడాలంటే మహిళలు తప్పనిసరి చదువుకోవాలి

## సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి

**బాన్సువాడ డిసెంబర్ 23 ప్రభాతవార్త**

సమాజం కుటుంబం బాగుపడాలంటే మహిళలు తప్పులు చదువుకోవాలని శుక్రవారం తెలంగాణ సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. బాన్సువాడ మున్సిపాలిటి పరిధిలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల (కొయ్యగుట్ట) లో జరుగుతున్న వాయిస్ ఫర్ గర్ల్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన తెలం గాణ రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాస రెడ్డి. ఈసం దర్భంగా స్పీకర్ పోచారం తన సందేశంలో జనాభాలో సగం మంది మహిళలు ఉన్నారు. ఇతరులపై ఆధార పడ కుండా స్వంత శక్తితో నిర్ణయాలు తీసుకునే విదంగా అమ్మా యిలను తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ఉద్యేశం. స్వీయ రక్షణ బాలికలకు అవసరం. అమ్మాయిలకు మానసిక , శారీ రక శక్తి రెండు అవసరం. మానసిక శక్తి మీ రంగంలో మిమ్ములను గమ్యానికి చేర్చితే, శారీరక శక్తి మిమ్ములను కాపాడుకోవడానికి ఉపయోగపడుతుంది. సమాజం, కుటు ంబం బాగుపడాలంటే మహిళలు తప్పని సరిగా చదువు కోవాలి. నిర్ణయాలు తీసుకునే బలం మహిళలకు రావాలి. సరైన జీవిత భాగస్వామిని నిర్ణయించుకునే దైర్యం, స్వతం త్రత మహిళలకు రావాలి మహిళలు తలుచుకుంటే సాదిం చలేనిది ఏమీ లేదు. మౌళిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వాల పరంగా మా వంతు. వాటిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందడం మీ వంతు దేశ అభివృద్ధి మీ చేతుల్లో ఉన్నది. బాలికలకు విద్య అవసరం అనే ఉద్యేశంతో బాన్సువాడ ప్రాంతంలో బాలికల కోసం ప్రత్యేకంగా పాఠశాలలు, కాలేజీలు మంజూరు చేయించాను. ఈ ఏడాది బాన్సువాడకు బాలికల ఉర్దూ మీడియం డిగ్రీ కాలేజీ మంజూరు అయింది. త్వరలోనే బాన్సువాడకు ఎస్. టి బాలికల రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు కాబోతోంది. స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయినీలు, బాలికలు పాల్గొన్నారు.




# రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల హాకీ పోటీలకు మెండోరా విద్యార్థుల ఎంపిక



**మెండోరా ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర హాకీ సంఘం ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో డిసెంబర్ 24 నుండి 26 తేదీలలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలికల హాకీ పోటీలలో పాల్గొనబోయే నిజామాబాద్ జిల్లా జట్టుకు జెడ్‌పిహెచ్ఎస్ మెండోరా పాఠశాలకు చెందిన క్రీడాకారులు ఎస్.కె.సమీరా, రిషిక, గంగోత్రి లు ఎంపిక కావడం జరిగినదని పాఠశాల వ్యాయామ ఉపా ధ్యాయుడు పింజ.సురేందర్ తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠ శాల ఆవరణలో రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన క్రీడా కారు లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.ఆరాధన, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది సలాం పాషా, జి.గంగాధర్, పి.దాస్, ఏ. దేవన్న, సి.హెచ్. వివేకవర్ధన్, చక్రపాణి, ఉమామహేశ్వరి, రవీం దర్, భూమన్నలు అభినందించారు. క్రీడాకారుల ఎంపికపై గ్రామ సర్పంచ్ మచ్చర్ల లక్ష్మి రాజా రెడ్డి, వీడీసీ సభ్యులు హర్షం వ్యక్తపరిచారు.

# బిఎల్ఎఫ్ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్తగా ఎస్.సిద్ధిరాములు

**కామారెడ్డి ప్రభాతవార్త, డిసెంబర్ 23**

గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన జహీరాబాద్ పార్లమెంట్ బిఎల్ఎఫ్ నియోజకవర్గస్థాయి సమావేశంలో జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త (కన్వీనర్) గా ఎస్.సిద్ధిరాములు, కో-కన్వీనర్ గా జబ్బార్ నాయక్. కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గా కుమ్మరి సదానందం, కో కన్వీనర్ గా బి.మహిపాల్, ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా వడ్ల సాయికృష్ణ, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గా కోరండ్ల సాయి బాబా, జుక్కల్ నియోజకవర్గ కన్వీనర్ గా కర్రెవార్ నగేష్ లను సమావేశంలో ఎన్నిక చేసినట్లు బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ..

# మిలిటెంట్ పోరాటాలకు సిద్ధంకండి

### ఐఎఫ్‌టియు జాతీయ ప్రధాన కార్యదర్శి బి.ప్రదీప్

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టి యు)తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు టి.శ్రీనివాస్ అధ్యక్షతన విద్యానగర్ లో మార్క్స్ భవన్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు జాతీయ,రాష్ట్ర మహాసభల గురించి చర్చించారు.పలు నిర్ణయాలు చేశారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు జాతీయ ప్రధాన కార్యదర్శి బి.ప్రదీప్ పాల్గొని మాట్లాడారు గత ఎనిమిది సంవత్సరాల కాలంలో బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ పరిశ్రమలను, దేశ సంపదను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారు. 367 ప్రభుత్వరంగ సంస్థలను ప్రధానంగా లాభాలు అర్జించే నవరత్న, మహారత్న, మినీ రత్న కంపెనీలను కార్పొరేట్ సంస్థల కు అప్పగించి వారి ఆస్తులు, సంపదను పెంచుతున్నారు. పర్మినెంట్ కార్మికులు లేకుండా కట్టు బానిసలుగా పని చేసే కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులుగా మార్చి ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారు. కార్పొరేట్ సంస్థల లాభాల పెంపుకు కార్మిక వర్గం పోరాడి సాధించిన 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మిక వర్గానికి మరణ శాసనం రాశారన్నారు. దేశభక్తి, స్వదేశీ, జాతీయత పేరుతో కార్మిక వర్గంపై దాడులకు పూను




ఈ విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ, ఎం. దాసు, సిహెచ్ భువనేశ్వర్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఐ కృష్ణ, భూమయ్య, కోశాధికారి గంట నాగయ్య,రాష్ట్ర కమిటీ సభ్యులు హరిత, గీత, నరేష్, శివ కుమార్, ఐ.వెంకన్న, వెంకటనారాయణ, అశోక్, సారంగపాణి, వెంకన్న, బ్రహ్మానందం, రాజు, పాల్గొన్నారు.

## పదో రోజుకు చేరిన సివిల్ సప్లై హామాలీల సమ్మె



**బాన్సువాడ డిసెంబర్ 23 ప్రభాతవార్త**

పదవ రోజుకు చేరిన సివిల్ సప్లై హమాలీల నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి రోజుకు చేరిన సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు ,డివిజన్ కన్వీనర్ డి శంకర్ లు సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు సివిల్ సప్లై హమాలీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని వారు ప్రభుత్వానికి సూచించారు .హమాలీల డిమాండ్లు గొంతెమ్మ కోరికలు కావని న్యాయమైన కోరికలని ఈ సందర్భంగా వారు తెలిపారు .ఈ సమ్మెలో పి సాయిలు, జి సాయిలు, జై భూమయ్య, ధర్మం, రాపర్తి సాయిలు, హనుమాన్లు, లక్ష్మి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుబందుకు దరఖాస్తు చేసుకోవాలి

**సిరికొండ,ప్రభాతవార్త**

యసంగి 2022 పంట కాలానికి సంబంధించి రైతుబందు పథకానికి దరఖాస్తు చేసుకొని రైతులు, నూతనంగా వచ్చిన పట్టా పాస్ బుక్ గల రైతులు, సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారి కి దరఖాస్తు సమర్పించాలని మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ శుక్రవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. 22 జూన్ 2022 నుండి 20 డిసెంబర్ 2022 వరకు కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు అర్హులని, ఇదివరకే దరఖాస్తు చేసుకున్నా రైతులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి చిట్టచివరి తేదీ 7 జనవరి 2023 అని తెలిపారు. ఇందుకు కావాల్సినవి పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ పాస్బుక్ జిరాక్స్ లు జతపరిచి ఏఈఓ కు సమర్పించాలని కోరారు.

## ఘనంగా ఎలమాస పండుగ



**జుక్కల్, ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం అటు కర్ణాటక మరియు మహారాష్ట్ర సరిహద్దులో ఉండటం వలన అక్కడి సంస్కృతి, సంప్రదాయాలతో ప్రకృతి పండగ అయినటువంటి ఎల మాస పండుగ ను ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే లేచి తీపి వంటలతో తమ పంట చేలలో పూజా కార్యక్రమం నిర్వహించి తమ పాడి పంటలు పాడి పశువులు అందరూ సుఖ సంతోషాలు ఉండాలని సంవత్సరానికి ఒకసారి ఎలా మాస పండుగను నిర్వహిస్తామని గ్రామ సర్పంచ్ వినోద్ తెలిపారు. అదేవిధంగా గ్రామంలోని మల్లన్న దేవుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ కుస్తీ పోటీలు నిర్వహిస్తామని మరియు సాయంత్రం కాలం ఎడ్లబండ్లతో ఊరేగింపు కార్యక్రమం కుస్తీ పోట్లకు కర్ణాటక మహారాష్ట్ర అది హద్దు అయినటువంటి ప్రాంతాల నుండి తెలంగాణ సరిహద్దు జుక్కల్ పెద్ద ఎడ్గి గ్రామంలో నిర్వహిస్తున్న కుస్తీ పోటీలకు వేలాదిమంది వీక్షించడానికి మరియు తమ సత్తను చూయించడానికి కుస్తీ పైల్వాన్లు వస్తారు అని ఆయన తెలిపారు. కుస్తీ పోటీలు చివరి పోటీ 5000 రూపాయలతో నిర్వహిస్తామని గ్రామ సర్పంచ్ వినోద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటువిజయ్ పటేల్ సాయ గౌడ్, గంగాధర్, విజయ్ పటేల్, మండల సమన్వయ అధ్యక్షులు గంగాధర్, వెంకట్ గౌడ్, సాయిలు ముదిరాజ్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శూన్యం పండుగ

**పిట్లం ప్రభాతవార్త**



పిట్లం మండలంలోని తదితర గ్రామాల్లో శుక్రవారం శూన్యం పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రైతులు ఉదయమే తమ పంట పొలాలకు చేరుకొని రైతులు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు .

## రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలి

**కామారెడ్డి డిసెంబర్ 23**

**ప్రభాతవార్త**



బీబీపేట్ మండలంలో ఈనెల 20వ తేదీ లోపు నూతన పట్టాపాస్ పొందిన రైతులందరూ జనవరి 7వ తేది లోపు రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలని మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు అంకన్నగారి నాగరాజు గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ నుంచి 10 వ విడుత రైతుబంధు పంట పెట్టుబడి సాయం పంపిణీకి ఏర్పాట్లు చేయమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ఆదేశాలు ఇచ్చి రాష్ట్ర రైతాంగానికి శుభవార్త అందించిన తరుణంలో నూతనంగా పట్టా పాస్ పొందిన రైతులందరూ జనవరి ఏడవ తేదీ లోపు దరఖాస్తు ఫారం నింపి నూతన పట్టా పాస్ పుస్తకం లేదా తహశీల్దార్ డిజిటల్ సంతకం చేసిన పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ ఖాతా, సంబంధిత ధ్రువపత్రాలు క్లస్టర్ పరిధిలోని ఏఈఓ లకు అందించి దరఖాస్తు చేసుకోవాలన్నారు ప్రస్తుతం రైతుబంధు పంట పెట్టుబడి సాయం పొందుతున్న రైతులందరికీ యధావిధిగానే రైతుబంధు సాయం వారి ప్రస్తుత అకౌంట్లోనే నేరుగా జమ అవుతాయన్నారు రైతులేవరైనా ఇదివరకే రైతుబంధుకు అనుసంధానం వున్న బ్యాంక్ అకౌంట్ లను మార్చుకోవాలని అనుకుంటే త్వరగా సంబంధిత క్లస్టర్ పరిధిలోని రైతు వేదిక లో నూతన బ్యాంక్ ఖాతాను ఏఈఓల కు అందించాలన్నారు ప్రతి ఏడాది రెండు సీజన్లలో ఎకరాకు రూ 10,000 చొప్పున అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనన్నారు యాసంగి పంట కాలానికి పెట్టుబడి సాయం అందిస్తున్న రైతు భాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ గార్కి ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ గార్కి మండల రైతుల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## మొఘా శివారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతి



**మద్నూర్ ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రం నుంచి మొఘా గ్రామ శివారు వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు ఎమ్మెల్యే హన్మంత్ షిండే కు వినతి పత్రం సమర్పించారు . శివారు రోడ్డు బాగు చేయిస్తే పంటపోలాలకు రాకపోకలు సజావుగా సాగుతాయని ద్విచక్ర వాహనాలు, మరియు ఇతర వాహనాలు కూడా వెళ్తాయని, పంట రవాణా కూడా సులభంగా జరుగుతుందని చెప్పారు. ఈ విషయం పై వెంటనే సానుకూలంగా స్పందించి రోడ్డు పనులు వచ్చే వర్షకాలం నాటికి పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హన్మంత్ షిండే రైతులకు హామీ ఇచ్చారు. . ఈ కార్యక్రమం లో రైతులు దరాస్ వార్ సంజయ్, రౌత్ వార్ నాగేష్ పటేల్, నాగంవార్ అవినాష్, బండి వార్ దత్తు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి భాషోపాధ్యాయుల సమావేశానికి వక్తగా ప్రవీణ్ శర్మకు ఆహ్వానం

**ఎర్గట్ల ప్రభాతవార్త డిసెంబర్ 23 :**



తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 25 వ తేదీ నాడు హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ సమావేశ మందిరంలో రాష్ట్రస్థాయి భాషోపాధ్యాయుల సమావేశం జరగ నున్నది. ఈ సమావేశంలో తడపాకల్ ఉన్నత పాఠశాల లో తెలుగు పండితులుగా పనిచేస్తున్న ప్రవీణ్ శర్మకి “విద్యార్థులలో సృజనాత్మక నైపుణ్యాలు ఉపాధ్యాయుల చొరవ” అనే అంశంపై వక్త గా మాట్లా డవలసిందిగా ఆహ్వానం అందింది. విద్యార్థుల చేత సృజనాత్మక అం శంలో వివిధ ప్రక్రియలలో రచనలు చేయిస్తున్నందుకు ఈ ఆహ్వానం అందిందని ప్రవీణ్ శర్మ తెలియజేశారు.

# వ్యవసాయంలోనే సాయం ఉంది

**సిరికొండ, ప్రభాతవార్త**

దేశానికి వెన్నెముక రైతు అని, వ్యవసాయం అనేది అన్నింటికీ సాయం అందిస్తుందని, వ్యవసాయంలోనే సాయం దాగి ఉందని,సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ రావుట్ల నర్సయ్య అన్నారు.శుక్రవారం రోజున స్థానిక పాఠశాలలో బహుభాషా కోవిదుడు, రాజకీయ దురంధరుడు, అపరచానక్యుడు, మాజీ ప్రధాని, తెలంగాణ ముద్దుబిడ్డ, పాములపర్తి వెంకట నరసింహారావు 18వ వర్ధంతిని,రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా రావుట్ల నర్సయ్య పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాల అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దేశ రాజకీయ, ఆర్థిక సంక్షోభంతో క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్న సమయంలో, తన చతురతను ప్రదర్శించే, వినూత్న ఆర్థిక సంస్కరణలకు నాంది పలికి, దేశ పురోగతికి, స్వావలంబనకు, ఆద్యుడు పీవీ నరసింహారావు అని కొనియాడారు. వ్యవసాయ నేపథ్యం ఉన్న కుటుంబంలో జన్మించిన పీవీ, చిన్నతనం నుండి చదువులలో దిట్ట, ఉన్నత విద్యను అభ్యసించి, విభిన్న భాషలపై పట్టు సాధించి, తనదైన ముద్ర వేశాడు. అదేవిధంగా దేశానికి వెన్నుముక రైతన్నలని, రైతు లేనిదే రాజ్యం లేదని, రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పటికీ బాగుపడదని అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో



మనందరం అవగాహన కలిగి ఉండి, సామాజిక వికాసానికి తోడ్పడాలని కోరారు. మహనీయుల జీవిత ఆశయాలు నెరవేర్చడంలో, ప్రతి ఒక్కరు క్రియాశీలక పాత్ర పోషించి, మనుగడ నిచ్చే మానవీయవిలువల సమాజ నిర్మాణాలకు సోపానాలు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బోధన్‌ను జిల్లాగా ప్రకటించే వరకు పోరాడతాం

### బార్ అసోసియేషన్

**బోధన్, డిసెంబర్ ప్రభాతవార్త :**

బోధన్ ను జిల్లాగా ప్రకటించేంత వరకు పోరాటం కొనసాగిస్తామని బోధన్ బార్ అసోసియేషన్ నాయకులు స్పష్టం చేశారు. బోధన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోధన్ కేంద్రంగా నూతన జిల్లాను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారానికి 5వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో బోధన్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ముస్కు గంగారెడ్డి, న్యాయవాదులు పి.శంకర్, సి.నర్సింలు, అజయ్ కుమార్, అంద్రస్కర్, జి.కల్యాణి, న్యాయవాద గుమస్తా జమీర్ ఖాన్ లు పాల్గొన్నారు. దీక్షను కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖాజా ఫయాజోద్దీన్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖాజా ఫయాజోద్దీన్ మాట్లాడుతూ నూతన జిల్లాను ఏర్పాటు చేయడానికి బోధన్‌కు తగినన్ని వనరులున్నాయని పేర్కొన్నారు. న్యాయవాదులు చేపడుతున్న దీక్షలకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా అక్కినేని అభిమాన సంఘం అధ్యక్షుడు సీనియర్ పాత్రికేయులు గంగప్రసాద్ అప్ప మద్దత్తు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సి.హెచ్ వి హన్మం తరావు,



శేఖర్ బోధన్కర్, నందకుమార్, అడ్లురి శ్రీనివాస్, ఎన్.ఈశ్వర్, ఇంద్రకరణ్, నాయక్ సాయిలు, వీరభద్రప్ప, బాణోత్ రమేష్, తర్ల శంకర్, వాజిద్ హుస్సేన్, ధరమ్మయ్య, ఫెరోజ్ , జె.శ్రీనివాస్, గుమస్తా సంఘం అధ్యక్షుడు గంగాధర్, గుమస్తాలు సందీప్, కేశవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తి కల్లుపై అధికారుల తనిఖీలు ఎక్కడ..?

- కల్తీ కల్లు మత్తులో ప్రజలు
- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ అధికారులు..?
- పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు
- కృత్తిమ కల్లుతొ రోగాల బారిన పడుతున్న ప్రజలు

**కామారెడ్డి ప్రభాతవార్త, డిసెంబర్ 23,**

పలు మండలాల్లో కల్తీకలు జరుగుతున్న అధికారులు మాత్రం తనిఖీలు చేయడం లేదని, తనిఖీలు చేసిన తుతు మంత్రంగా తనిఖీలు చేస్తున్నారని ఆయా మండలాల ప్రజలు ఆరోపిస్తున్నారు. కామారెడ్డి, మాచారెడ్డి, సదాశివ నగర్, రామారెడ్డి మండలాలలో జోరుగా కల్తీ, కృత్తిమ కల్లుతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఈ విషయాలు సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలిసిన ఏలాంటి చర్యలు లేవని ఆయా మండలాల ప్రజలు ఆరోపిస్తున్నారు. కొన్ని మండలాల్లో ప్రజలు కల్లులేనిది ఉండలేని పరిస్థితికి చేరుకున్నారు. ఈ విషయాలన్నీ ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలిసిన ఏలాంటి చర్యలు తీసుకోకపోవడమే కాకుండా ,సమాచారం ఇచ్చిన వారిని సైతం అయితే




మమ్మల్ని ఏం చేయమంటారు అని అనడం అస్యాస్పదంగా ఉంది. ప్రజలు కళ్ళు మత్తులో ఉంటే ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నారని మేధావి వర్గం పేర్కొంటుంది. చాలా గ్రామాలలో ప్రజలు ఉదయం టీ కి బదులుగా కల్లుని సేవిస్తున్నారనీ ఆరోపణలు ఉన్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు తమకేమి తెలియనట్లు వ్యవహరించడం గమనార్హం.

# ఏసుక్రీస్తు చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించాలి

### ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

**కామారెడ్డి ప్రభాతవార్త, డిసెంబర్ 23,**

ఏసుక్రీస్తు చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించాలని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని లక్ష్మీదేవి గార్డెన్ లో శుక్రవారం క్రిస్టమస్ సెలబ్రేషన్స్‌కు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతు ఏసుక్రీస్తు శాంతి, ప్రేమ ను పంచాడన్నారు. అన్ని వర్గాల ప్రజలు సోదర భావంతో మెలగాలని సూచించారు. దేశంలో ఏ రాష్ట్రం క్రిస్టమస్‌ను అధికారికంగా నిర్వహించడం లేదన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అన్ని వర్గాల పండగలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. కామారెడ్డి పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కామారెడ్డి నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం, నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కేకును కట్ చేశారు.ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ అన్ని మతాలను ప్రభుత్వం గౌరవిస్తుందని తెలిపారు. అన్ని మతాలకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తుందన్నారు. క్రైస్తవులకు క్రిస్మస్ శు



భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఆర్డీవో శ్రీనివాసరెడ్డి, ఎంపీపీలు ఆంజనేయులు, బాలమణి, కౌన్సిలర్లు గోదావరి, కృష్ణాజి రావు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ నిరసన

**కామారెడ్డి ప్రభాతవార్త, డిసెంబర్ 23**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించి కలెక్టర్ ఏవో కు వినతి పత్రాన్ని అందజేశారు. గత 28 సంవత్సరాలు నుండి మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటాలు చేశాము అన్నారు. మొదటి నుండి బిజెపి పార్టీ నాయకులు మాకు అండదండలిస్తూనే ముందుకు నడిపించారు. కానీ అధికారంలోకి వచ్చిన వేణు వెంటనే ఎస్సీల వర్గీకరణ న్యాయబద్ధమైన డిమాండ్ అని వారికి మేము అండగా ఉండి వర్గీకరణ చేయిస్తామని స్వయంగా మంత్రి వెంకయ్య నాయుడు, కిషన్ రెడ్డి, మోడీ లు మాట ఇవ్వడం జరిగినదని , అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మాదిగలను మోసం చేస్తూనే వస్తున్నారు. మాదిగ మాదిగ ఉపకులాల ఎస్సీ వర్గీకరణ అంశం మీదనే ఆధారపడి ఉన్నది. దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ శీతాకాల సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టపద్ధత కల్పించాలని ప్రధానంగా డిమాండ్ చేస్తున్నాము అన్నారు .ఇకనైనా మీరిచ్చిన మాటకు కట్టుబడి ఉండి మా మాదిగలకు న్యాయం చేస్తారని నమ్ముతున్నాము, లేని పక్షంలో 2023 సంవత్సరంలో బిజెపి నాయకులను తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ కూడా తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నాము అన్నారు . తెలంగాణ ప్రభుత్వం వచ్చి ఎనిమిది సంవత్సరాలైనా మాకు న్యాయం చేసే విషయంలో కేసీఆర్ మాటే ఇవ్వడం జరిగింది. ఈ శీతాకాల సమావేశాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవ తీసుకొని బిల్లును ప్రవేశపెట్టే విధంగా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాము అన్నారు .తెలంగాణ




ఎమ్మెల్యేలకు, మంత్రులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది, గతంలో కేసీఆర్ నిండు అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ చేయిస్తానని ఒప్పుకున్నారు. కాబట్టి ఇప్పటికైనా వర్గీకరణ జరిపించే బాధ్యత కూడా తీసుకొని మా మాదిగలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కంతి పద్మారావు మాదిగ, కామారెడ్డి జిల్లా ఎంఎస్పి పార్టీ ఇంచార్జ్ ఆరు బాగయ్య, మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సత్తి గారి లక్ష్మి, మాదిగ మహిళా అధ్యక్షురాలు పురుషోత్తం మాదిగ, ఎమ్మెస్పీ పార్టీ జిల్లా కన్వీనర్ ఎంఎస్ఎఫ్ స్టేట్ సెక్రటరీ బైరపోగు శివకుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ బాలరాజు మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ నాయకులు శ్రీకాంత్ దాతయ్య, మాదిగ మురళి గౌడ్, ఆర్ లింగం, ప్రవీణ్, లక్ష్మి, శివ, రాజులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి

### తాను పెట్టిన తీగే తన ప్రాణం తీసిన వైనం



**బిచ్కుంద ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని గుండె కల్లూరు గ్రామంలో కర్రివార్ యదిగొండ (45) శుక్రవారం ఉదయం 6 గంటలకు తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు అడవి జంతువుల నుంచి రక్షణ కొరకు తన పొలం చుట్టు ఏర్పాటు చేసుకున్న విద్యుత్ తీగ కాలికి తగిలి కరెంటు షాక్ తో పొలంలో రైతు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు. మృతుడి భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. కావున మండల పరిధిలోని రైతులు తమ వ్యవసాయ పొలాలకు అడవి జంతువుల నుంచి రక్షణ కొరకు కరెంటు తీగలు ఏర్పాటు చేసినచో ఇలాంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది కావున ఎవరు కూడా ఇలా విద్యుత్ వైర్లను ఏర్పాటు చేయరాదని ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## నేడు అంతంపల్లిలో రాజీవ్ గాంధీ విగ్రహ ఆవిష్కరణ



**బిక్కనూర్, ప్రభాతవార్త:**
మండలంలోని అంతంపల్లి గ్రామంలో శనివారం దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి తెలిపారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ మంత్రి షబ్బీర్ అలీ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని, మండలంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు.

## పనుల గురించి అవగాహన సదస్సు



**నస్రుల్లాబాద్ డిసెంబర్ 23 (ప్రభాత వార్త)**
నస్రుల్లాబాద్ మండలం కేంద్రంలో శుక్రవారం రోజున మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం సమావేశం నిర్వహించారు. 15వ ఆర్థిక ప్రత్యేక పనుల సమావేశం నిర్వహించారు. .ఏమేం పనులు చేయాలో. ఏమి పనులు చేసుకోవాలో. సర్పంచులకు కార్యదర్శులకు అవగాహన కల్పించడం జరిగింది. .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం ఎం పి ఓ రాము సర్పంచులు కార్యదర్శులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రానికి తరలిన మండల బిఆర్ఎస్ నాయకులు



**బిక్కనూర్, ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ రైతులను మోసం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాల్ రెడ్డి, జెడ్పిటిసి పద్మ నాగభూషణం గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ భగవంతు రెడ్డి, మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు.

## తాహసిల్దార్ కార్యాలయంలో ట్రైనీ కలెక్టర్ శిక్షణ

**బిక్కనూర్, ప్రభాతవార్త:**
మండల తాహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం శిక్షణ కలెక్టర్ శివేందర్ శిక్షణ తీసుకోవడానికి కార్యాలయానికి వచ్చారు. ఆయన విద్యాసాగర్ పర్యవేక్షణలో రెండు వారాలపాటు రెవెన్యూ సంబంధిత అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించి శిక్షణ తీసుకోవడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నర్సింలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా అయ్యప్ప స్వాముల మహా పూజ

**సిరికొండ,ప్రభాతవార్త 23**
మండలంలోని పెద్దవాల్గొట్ గ్రామంలో శుక్రవారం అయ్యప్ప స్వాములు ఘనంగా మహా పూజ నిర్వహించారు. ముందుగా అరటి చెట్లతో అయ్యప్ప, వినాయకుడు, కుమారస్వామి విగ్రహాలకు మంట పాలు నిర్మించారు. మండపాలలో స్వామివారిని ప్రతిష్టించి అభిషేకం నిర్వహించారు. అయ్యప్ప మాలధారులు 41 రోజులు నియమ నిష్ఠలతో కఠినంగా స్వామివారి దీక్షను కొనసాగిస్తారు. మహా పూజలో స్వామివారి మూలవిరాట్ ను ఊరేగిస్తూ డోలాయమానం చేస్తూ, పాలు, నెయ్యి, భస్మం,, తేనె ,పెరుగు లతో కూడిన పంచామృతంతో అభిషేకించి మూలవిరాట్ను ఊరేగిస్తారు .18 మెట్లు గా ఏర్పాటుచేసి, మానవ శరీరంలో ఉన్న దుర్గుణాలను అంతమొందించాలని దీపాలు వెలిగించి స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్ లు గంగదాస్,చిన్నారెడ్డి,శ్రీనివాస్, బాలరాజు పాల్గొన్నారు.

## పాఠశాల డెవలప్మెంట్ కమిటీకి విరాళం

**ప్రభాతవార్త, జక్రాన్‌పల్లి**
జక్రాన్ పల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి రిటైర్డ్ ఎలక్ట్రికల్ %ఐజు% రాజేశ్వర్ రెడ్డి, గ్రామస్తులు, 50వేల రూపాయలు స్కూల్ డెవలప్మెంట్ కమిటీకి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ డి ఈ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తన వంతు సహాయంగా ఏప్రిల్ 2023 నుండి ఆరు నెలల పాటు ప్రతి నెల 25వేల రూపాయలు విరాళంగా ఇస్తున్నట్లు స్కూల్ డెవలప్మెంట్ కమిటీకి తెలియజేశారు. విరాళం అందజేసిన రాజేశ్వర్ రెడ్డి , గ్రామస్తులకు స్కూల్ డెవలప్మెంట్ కమిటీ, విద్యార్థుల, తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కం చంద్రకళ బాలకిషన్, లాలన వృద్ధాశ్రమం వ్యవస్థాపకులు గడ్డం రాజారెడ్డి, డాక్టర్ సుభాష్, మాజీ సర్పంచ్ నర్సారెడ్డి, ఎంపీటీసీ మరియా సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు ధర్నాలో బాన్సువాడ నాయకులు

**బాన్సువాడ డిసెంబర్ 23 ప్రభాతావార్త.**
లకామారెడ్డి రైతు వ్యతిరేక ధర్నాలో శుక్రవారం బాన్సువాడ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా వి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.ఆర్ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ధర్నా లో జిల్లా ఎమ్మెల్యేలు శ్రీ గంప గోవర్ధన్, శ్రీ హన్మంతు షిండే,జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు ముజీబుద్దిన్, జెడ్పీ చైర్ పర్సన్ శ్రీ మతి దఫెదర్ శోబా రాజు,జిల్లా రైతు బంధు అధ్యక్షులు అంజిరెడ్డి బాన్సువాడ నియోజక వర్గ ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి పాల్గొన్న ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి. ఈ ధర్నాలో బాన్సువాడ, కామారెడ్డి,ఎల్లారెడ్డి,జుక్కల్ నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే షకీల్ వెంటనే క్షమాపణ చెప్పాలి

**నస్రుల్లాబాద్ డిసెంబర్ 23( ప్రభాతవార్త)**
నస్రుల్లాబాద్ మండల కేంద్రంలోని శుక్రవారం రోజున. బిజెపి మండల అధ్యక్షుడు చందూర్ హనుమాన్లు విలేకరు సమావేశం ఏర్పడడం . చేయడం. జరిగింది. సందర్భంగా .బోధన్ షకీల్ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ పైన అనుచిత వాక్యాలను చేయడం. జరిగింది. తెలంగాణ కోసం ఎమ్మెల్యే పదవిని త్యాగం చేసిన నాయకుడు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎక్కడున్నావ్ .సత్తా లేని షకీల్ నీవు ఉద్యమ నాయకుడైన ఎండల లక్ష్మీనారాయణ ను విమర్శిస్తావా.నోరు ఉంది కదా అని ఏది పడితే అది మాట్లాడతావా. చేసిన వాక్యాలను వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని. మండల అధ్యక్షుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చందూరి హనుమాన్లు అసెంబ్లీ కన్వీనర్ శ్రీకాంత్ జె వై ఎం అధ్యక్షుడు రాము శేఖర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రైతు దినోత్సవం

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**
ఆర్మూర్ మండలం మామిడిపల్లిలో జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా బీ ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం సీనియర్ నాయకుడు మల్యాల నర్సారెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలపై ఎట్టి పరిస్థితిలోనూ ఉపేక్షించరాదని దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ రైతులు వ్యవసాయాన్ని ఉద్దేశించి చేసిన హక్కులు ఇవి. వ్యవసాయం తప్ప మరో వ్యాపకం తెలియని వారు నష్టపోయిన ప్రతిసారి కష్టాన్ని నమ్ముకునే వాడు తాను పస్తుగా ఉండి ప్రపంచానికి అన్నం పెట్టేవాడు ఈ ప్రపంచంలో ఒక రైతు మాత్రమే. దేశ ఐదవ ప్రధానమంత్రి రైతు నాయకుడు చౌదరి చరణ్ సింగ్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మల్యాల నర్సారెడ్డి మాట్లాడారు. ప్రపంచ స్థాయి మార్కెట్లో వ్యాపారులు మెచ్చిన పసుపును పండించిన రైతులు ఈ రాష్ట్రంలో ఉన్నారు. జాతీయ మార్కెట్ సంగ్లికి నాణ్యమైన పసుపును అందించడమే కాకుండా ఉత్తరాది రాష్ట్రాల్లో అక్కడి రైతులు పశుగణాభివృద్ధి కోసం వినియోగించే పశుగ్రాసం పండించే రైతులు ఆర్మూర్ ప్రాంతం వారే అని గర్విస్తున్నాం. మండలంలోని అంకాపూర్ గ్రామంలో చేస్తున్న సేద్యం దేశానికి ఆదర్శం అని మల్యాల నర్సారెడ్డి తెలిపారు.

## విజయవంతంగా జనంతో మనం గడప గడపకు బీజేపీ

**బోధన్, డిసెంబర్ ప్రభాతవార్త :**
బోధన్ మండలంలో జనంతోనే మనం గడప గడపకు బీజేపీ కార్యక్రమం విజయవంతం గా కొనసాగుతుందని బీజేపీ నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, మోహన్ రెడ్డి లు ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం బోధన్ మండలంలోని ఎరాజ్ పల్లి, కెవి రెడ్డి నగర్, అమ్దాపూర్, ఊట్ పల్లి, రాజీవ్ నగర్ తాండా లలో జనంతోనే మనం గడప గడపకు బీజేపీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర ద్వారా ఆయా గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా మేడపాటి, మోహన్ రెడ్డి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, కల్వకుంట్ల కుటుంబం మాత్రమే అభివృద్ధికి నోచుకుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరాలంటే భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యమవుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పాలనను ఎండగడుతూ, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాబోయే 2023 సం. లో ప్రజలు బీఆర్ఎస్ ను దించి బీజేపీ ని గద్దెనెక్కిస్తారని నొక్కి చెప్పారు. నేటి వరకు 35 గ్రామాలలో జనంతోనే మనం గడప గడపకు బీజేపీ కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ,మండల అధ్యక్షులు బాలరాజు, పోశెట్టి, నాయకులు శ్రీధర్, విఠల్ గౌడ్, రచ్చ సుదర్శన్, సాయి రెడ్డి, వాసు, హరి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో గుండెపోటుతో ప్రయాణికుడి మృతి

**బిక్కనూరు, ప్రభాతవార్త**
మండల కేంద్రం శివారులో స్థానిక టోల్ ప్లాజా వద్ద హైదరాబాదు నుండి నిర్మల్ వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న నిర్మల్ జిల్లా తానూర్ మండలానికి చెందిన నాగారావు అనే వ్యక్తి బస్సులో ఒక్కసారిగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయాన్ని గమనించిన ప్రయాణికులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

## బట్టాపూర్ క్రషర్, క్వారీని వెంటనే మూసివేసి

# బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

### ఏలేటి మల్లికార్జున్ రెడ్డి



**ఎర్గట్ల ప్రభాతవార్త డిసెంబర్ 23 :**
మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం లో తలపెట్టిన ధర్నాలో పాల్గొన్న బాల్కొండ నియోజకవర్గ బిజెపి నాయకులు డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ ఈ బట్టాపూర్ క్రషర్ మరియు క్వారి అక్రమ సంపాదనకు అడ్డాగా మారిందని బిఆర్ఎస్ నేతల కనుసన్నల్లో ఈ అక్రమాలు జరుగుతున్నాయని, ప్రభుత్వం చూసి చూడనట్టుగా వ్యవహరిస్తుందని ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తుందని తక్షణమే ఈ క్రషర్ మరియు క్వారిపై చర్యలు తీసుకొని మూసివేయాలని డిమాండ్ చేసారు. బట్టాపూర్ క్రషర్లో చాల అవినీతి జరిగిందని 13000 క్యూబిక్ మీటర్స్ పర్మీషన్ 2016లో తీసుకొని ఇప్పటివరకు దాదాపు 9.9 లక్షల క్యూబిక్ మీటర్స్ అక్రమంగా మైనింగ్ చేసారని 11 నెలల నుండి దాదాపు 51 లక్షల కరెంటు బిల్లు పెండింగులో ఉన్నా అధికారులు పట్టనట్టుగా ఉన్నారని అదే ఒక సామాన్య కుటుంబం నెల బిల్లు కట్టకపోయినా అధికారులు ఊరుకోరని అన్నారు. ఈ బట్టాపూర్ క్రషర్ ద్వారా దాదాపు పన్ను రూపంలో 110 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి కట్టాల్సి ఉందని కట్టకుండా కాలం వెల్లదీస్తున్నా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వానికి సకాలంలో పన్నులు కట్టి ఉంటే బట్టాపూర్ గ్రామానికి మరియు మండలానికి కలిపి 50 కోట్ల రూపాయల ప్రయోజనం కలిగేదని అన్నారు. క్రషర్ మరియు క్వారీ నిర్వాహకులు అటవిశాఖ పరిధికి సంబంధించిన స్థలంలో ఎటువంటి అనుమతి లేకుండా రవాణాకు అనుగుణంగా అక్రమంగా రోడ్డు వేసారని దానిని కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు తక్షణమే ఈ క్రషర్ మరియు క్వారీని మూసివేయాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో మరింత ఆందోళనలు ఉధృతం చేస్తామని అన్నారు. ధర్నాలో ఆయన వెంట బాల్కొండ అసెంబ్లీ కన్వీనర్ మల్కన్న మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ ,ఏర్గట్ల మండల అధ్యక్షులు ఏలేటి నారాయణ రెడ్డి ఎంపీటీసీ బొల్లి శంకర్,తోకల నర్సయ్య, ఘన శ్యామ్ అయోధ్య నర్సయ్య, గంగారెడ్డి, పడిగెల రవి, పద్మ, భీంగల్, మోర్తాడ్, బాల్కొండ, కమ్మర్‌పల్లి,భీంగల్, వేల్పూర్,ముప్కాల్ మండలాల అధ్యక్షులు ములిగె మహిపాల్, రమేశ్, నరేష్, కట్టసంజీవ్, అంబటి నవీన్, గిరిస్వామి, నోముల సాయిరెడ్డి,మరియు బీజేపీ నాయకులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, మరియు సర్పంచులు ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుధర్నాలో పాల్గొన్న ఎర్గట్ల బిఆర్ఎస్ నాయకులు



**ఎర్గట్ల ప్రభాతవార్త డిసెంబర్ 23 :**
బిఆర్ యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నాయత్వంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని శుక్రవారం నిర్వహించిన కలెక్టరు ధర్నాచౌక్ వద్ద "రైతుధర్నా" కార్యమంలో ఎర్గట్ల మండలం నుంచి పెద్ద ఎత్తున రైతులు,బిఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎర్గట్ల మండల పార్టీ అధ్యక్షులు ఎనుగందుల రాజాపూర్ణానందం ,ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, మండల నాయకులతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతు... ఉపాధి హామీ పథకం పనుల్లో రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్రం చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఎండగడతు శుక్రవారం పెద్ద ఎత్తున రైతులు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ధర్నాలొ పాల్గొనడం జరిగింది. ఉపాధి హామీ పథకం నిధులతో రైతులు నిర్మించుకున్న ధాన్యం ఆరబోత కల్లాలపై కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా నిర్వహిస్తోందని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంపై వ్యతిరేకతను ప్రదర్శిస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబోసెందుకు రైతులు నిర్మించుకున్న కల్లాలపై కుట్రలు చేస్తున్నారని వారు మడ్డిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితమైన వైఖరిని వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో తిరుగుబాటు తప్పదని వారు హెచ్చించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ గంగారం, కో ఆప్షన్ నెంబర్ అష్రఫ్ తొర్తి సర్పంచ్ కుండ నవీన్, అంజిరెడ్డి, బద్దం ప్రభాకర్, జైన్ ఉద్దీన్, పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరాలతో పురుగుల మందు పిచికారి లాభదాయకం



**బిక్కనూర్, ప్రభాతవార్త:**
డ్రోన్ కెమెరాలతో పురుగుల మందు పిచికారి చేయడం ఎంతో లాభదాయకమని రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ భూపతి చెప్పారు. శుక్రవారం మండలంలోని లక్ష్మీ దేవునిపల్లి గ్రామంలో సుభాన్ రెడ్డి అనే రైతు సాగు చేసినా పంటలకు డ్రోన్ కెమెరా సహాయంతో పురుగుల మందు పిచికారి చేశారు. రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ప్రోగ్రాం కోఆర్డినేటర్ భూపతి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రోన్ కెమెరా తయారుకు సుమారు 6 లక్షల రూపాయలు ఖర్చవుతుందని చెప్పారు. దీని ద్వారా కలుపు మందు పురుగుల మందు ఒక ఎకరానికి 10 నిమిషాలలో స్ప్రే చేయడం జరుగుతుందని వివరించారు. ఒక ఎకరానికి రైతుకు 600 రూపాయలు ఖర్చు వస్తుందని చెప్పారు. ద్వారా 70% మందు ఉపయోగిస్తే 100% పంటకు సరిపోతుందని తెలిపారు. మండలంలో ఆరు గ్రామాలను ఆదర్శంగా తీసుకొని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కూలీల కొరత ఏర్పడిన దృశ్య రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా రైతు సుభాన్ రెడ్డి మాట్లాడుతూ తక్కువ సమయంలో ఎక్కువ పంటకు స్ప్రే చేసే అవకాశం వచ్చిందని తెలిపారు. అంతేకాకుండా ఖర్చు కూడా తక్కువ అవుతుందన్నారు. వీటన్నిటికీ కూడా డ్రోన్ కెమెరా సహాయంతో పురుగుల మందు స్ప్రే చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## శ్రీకాంత్ అనుమానస్పద మృతిపై దర్యాప్తు చేస్తున్నాం

### సిసిఎస్ ఏసీపీ రమేష్



**బోధన్, డిసెంబర్ ప్రభాతవార్త:**
విద్యార్థి శ్రీకాంత్ అనుమానాస్పద మృతి పై దర్యాప్తు చేస్తున్నామని సీసీఎస్ ఏసీపీ రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ ఠాణా లో విలేకరుల సమావేశం నిర్వహించారు. శ్రీకాంత్ మృతి పై దర్యాప్తు కొనసాగుతుందని, కేసును అన్ని కోణాల్లో పరిశీలిస్తున్నామని ఏసీపీ రమేష్ తెలిపారు. మృతుడు శ్రీకాంత్ గ్రామంలో విచారణ చేశామని, మృతుడు చివరి సారిగా ఎవరిని కలిశాడో, అతనిని చివరగా ఎవరు చూశారో అనే కోణంలోను దర్యాప్తు చేపడుతున్నామన్నారు. మృతుని చరవాణి, దుస్తులను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపడం జరిగిందని తెలిపారు. మృతుడి బంధువులు అనుమానం వ్యక్తం చేసిన వారి కోణంలోను విచారిస్తున్నామని అన్నారు. ఫోరెన్సిక్ రిపోర్ట్ వచ్చిన తరువాత మృతు డిది హత్యా, ఆత్మహత్య నో వెలువడే అవకాశం ఉందన్నారు. సిసిఎస్ సిఐ రాజశేఖర్, టాస్క్ ఫోర్స్ సిఐ శ్రీధర్ లు వున్నారు.

## బీఆర్ఎస్ పార్టీ తాటాకు చప్పట్లకు బయపడేదిలేదు

### బీజేపీ నాయకులు



**బోధన్, డిసెంబర్ ప్రభాతవార్త :**
బీఆర్ఎస్ పార్టీ చేసే తాటాకు చప్పట్లకు భయపడేది లేదని బీజేపీ బోధన్ నియోజకవర్గ సీనియర్ నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి లు అన్నారు. రైతులకు కల్లాలు నిర్మించుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం నిధులు కేటాయించలేక, కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని మేడపాటి ప్రకాష్ రెడ్డి నివాసంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం పరిపాలనను గాలికి వదిలేసిందని, అసెంబ్లీ సమావేశాలు కూడా పరిపూర్ణంగా నిర్వహించే ఓపిక కూడా లేకుండా పోయిందని వాపోయారు. ధర్నా చౌక్ లను ఎత్తేసిన తెలంగాణ ప్రభుత్వం స్వయంగా ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. నిన్న టిఆర్ఎస్, నేడు బిఆర్ఎస్ రేపు విఆర్ఎస్ అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా పట్టణ, మండల అధ్యక్షులు బాలరాజు, పోశెట్టి, జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, కూరేళ్ల శ్రీధర్, ఎడపల్లి మండల అధ్యక్షుడు కమలాకర్, బోధన్ పట్టణ, మండల కార్యదర్శులు వాసు, హరికృష్ణ, ప్రవీణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్ గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## డెస్క్ బెంచీల వితరణ

**ప్రభాత వార్త, జక్రాన్ పల్లి:**
జక్రాన్ పల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు 22డెస్క్ బెంచీలను శుక్రవారం డొనేట్ చేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త దయానంద్ రెడ్డి ఈ సందర్భంగా బెంచీలను డొనేట్ చేసిన దయానంద్ రెడ్డిని, సర్పంచ్ జక్కం చంద్రకళ బాలకిషన్, అభినందించారు . ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు వేముల నాగభూషణం, ఇన్చార్జ్ హెచ్ఎం సుధాకర్, జగదీశ్వర్, తదితరులు ఉన్నారు.